Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com సోమవారం 03 మార్చి 2025 సంపుటి :2 సంచిక: 159 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-

## రేవంత్ రెడ్డీ... నీకు చేతనైతే చంద్రబాబుపై యుద్ధం ప్రకటించు

ఎస్ఎల్బీసీ టన్నెల్ ను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

ఆదరాబాదరాగా ఎస్ఎల్బీసీ పనులను పరుగెత్తించారన్న హరీశ్ రావు

కార్మికులు వద్దన్నా వినకుండా వారిని మృత్యుకుహరంలోకి నెట్టారని ఆగ్రహం

సీఎం రేవంత్ రెడ్డి నేడు ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలపరిశీలనకు వెళ్లడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. మీ రాజకీయ ప్రయోజనాల కోసం సాంకేతికపరమైన అంశాలు నిర్లక్ష్యం చేసి ఆదరాబాదరాగా ఎస్ఎల్బీసీ పనులను పరుగెత్తించారని విమర్శించారు.



మిగతా 2 లో



## వరంగల్‌లో ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక వ్యాఖ్యలు

బన్సీలాల్ పేట్, మార్చి 2 :తెలంగాణవీణ

వరంగల్‌లోని మామునూరులో నూతన విమానాశ్రయాన్ని నిర్మించేందుకు కేంద్రం గ్రీన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కేంద్ర పౌర, విమానయాన శాఖ మంత్రి కింజారాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని సేకరించి ఇస్తే వెంటనే పనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ వార్తను ప్రజలతో పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు.హైదరాబాద్‌లోని సీజీవో టవర్స్‌లోని పీఐబీ సెమినార్ హాల్‌లో కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ఆర్మూరు ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డితో కలిసి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. దేశంలోని ముఖ్యమైన రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణలో ఇప్పటివరకు కేవలం ఒకే ఒక విమానాశ్రయం ఉన్నదని ఆయన అన్నారు. దీర్ఘకాలంగా ఉన్న ప్రజల డిమాండ్ దృష్టిలో పెట్టుకొని వరంగల్ సమీపంలోని మామునూరులో మరొక నూతన ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సంతోషకరమని ఆయన అన్నారు.దేశానికి స్వాతంత్రం రాకముందే 696 ఎకరాలలో మామూనూర్‌లో విమానాశ్రయం ఉండేదని రామ్మోహన్ నాయుడు గుర్తుచేశారు. 1981 వరకు అక్కడ విమాన సేవలు కొనసాగాయని ఆయన తెలిపారు. ఆ ఎయిర్‌పోర్టులో కేవలం 1800 మీటర్ల రన్ వే మాత్రమే ఉన్నదని, అది కూడా శిథిలావస్థకు చేరిందని పేర్కొన్నారు. సాధారణంగా ఎయిర్‌పోర్టు కోసం 2800 మీటర్ల రన్ వే ఉండాలనే నిబంధనలు ఉన్నాయని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో 280 ఎకరాల స్థలాన్ని సేకరించాలని కోరడం జరిగింది చెప్పారు. ఇందుకోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్థల కొనుగోలు కోసం జీవో జారీ చేసిందని దీంతో నూతన ఏర్పాటుకు కేంద్రం అనుమతులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు.



## బొలీవియాలో రెండు బస్సులు ఢీ.. 37 మంది మృతి

2

## ఇది ఒక విపత్తు...

అందరం సానుభూతి ప్రకటించాల్సిన సమయం: సీఎం రేవంత్ రెడ్డి



ఎస్ఎల్బీసీ వద్ద ప్రమాదం...

8 మంది గల్లంతు

కొనసాగుతున్న సహాయక చర్యలు

నేడు టన్నెల్ ను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

2

## చెన్నైలో ఇళయరాజా నివాసానికి వెళ్లిన సీఎం స్టాలిన్

ఈ నెల 8న లండన్ లో ఇళయరాజా సింఫనీఇళయరాజాను కలిసి స్వయంగా అభినందించిన సీఎం స్టాలిన్

ఇళయరాజాని ప్రపంచవ్యాప్త తమిళ ప్రజల సంగీత శ్వాస అని అభివర్ణన

2



## శిఖరాగ్ర చర్చల్లో యుద్ధం.. డొనాల్డ్ ట్రంప్-జెలెన్‌స్కీ మధ్య మాటల తూటాలు

వైట్‌హౌస్‌లో అర్ధాంతరంగా ముగిసిన సమావేశం ఏ ఒప్పందం లేకుండానే ఉక్రెయిన్ నిష్క్రమణ

వాషింగ్టన్: తెలంగాణవీణ

నిత్యం ప్రశాంతంగా ఉండే వైట్ హౌస్ శుక్రవారం ఇద్దరు దేశాధినేతల వాగ్వాదంతో దద్దరిల్లింది. ఎవరూ తగ్గకపోవడంతో అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీల మధ్య జరిగిన సమావేశం రసాభాసగా మారింది. అమెరికా ఏం చేయాలో చెప్పవద్దంటూ జెలెన్‌స్కీని ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. దీంతో రష్యాతో యుద్ధంపై శాంతి, ఉక్రెయిన్‌లో అరుదైన ఖనిజాల తవ్వకాలకు సంబంధించిన ఒప్పందాలు జరగకుండానే జెలెన్‌స్కీ వైట్‌హౌస్ నుంచి నిష్క్రమించారు. అనూహ్య పరిణామాలు ఉక్రెయిన్‌లో ఖనిజాల వెలికితీత, రష్యాతో యుద్ధం ముగింపునకు సంబంధించి అమెరికాతో ఒప్పందానికి శుక్రవారం అన్ని ఏర్పాట్లు జరిగాయి.





## కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం

రాజన్న సిరిసిల్ల :తెలంగాణవీణ

కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా కేటీఆర్ దేవునిగుట్ట తండాలో రైతులను కలిశారు. ఈ సందర్భంగా సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కాళేశ్వరం నుంచి నీళు తీసుకువచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే దేవునిగుట్ట తండాలోని రైతులు వ్యవసాయం చేసేవారు. కేసీఆర్ మీద ఉన్న కోపం, ద్వేషంతో మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించడంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. సిరిసిల్ల ప్రాంతంలోని చాలామంది రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం నీళ్లు రాక తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని కేటీఆర్ పేర్కొన్నారు.

మిగతా 2 లో

# భద్రాచలం  సూర్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...

## ఆధునిక వైద్యం ప్రతి ఒక్కరికి అందుబాటులోకి రావాలి సూర్య హాస్పిటల్ ...

**తెలంగాణవీణ/పినపాక**

డాక్టర్స్ ఎం. గీతా పావని ప్రముఖ కిడ్నీ వ్యాధి నిపుణులు మరియు ఎన్.ఎస్. పవన్ రెడ్డి జనరల్ ఫిజీషియన్ ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండలం ,జానంపేట గ్రామం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు భద్రాచలం  సూర్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరానికి భద్రాచలం సూర్య హాస్పిటల్ కు చెందిన ప్రముఖ కిడ్నీ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎం.గీతా పావని మరియు జనరల్ ఫిజీషియన్ ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎన్ఎస్ పవన్ రెడ్డి మరియు హాస్పటల్ సిబ్బంది హాజరయ్యారు.

ఈ ఉచిత వైద్య శిబిరంలో హాజరైన పినపాక మండలంలోని పలు గ్రామాలకు చెందిన రోగులను ఉద్దేశించి డాక్టర్ ఎం. గీతాపావని మాట్లాడుతూ  ప్రారంభ దశలోనే కిడ్నీ వ్యాధిగ్రస్తులు సరైన చికిత్స తీసుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే నిరుపేద కుటుంబాల్లో ఈ కిడ్నీ వ్యాధి బారిన ఎక్కువ మంది పడుతున్నారని కిడ్నీ సమస్యలతో అనేక రకాలుగా బాధించబడుతున్నారని, వీరందరికీ సరైన చికిత్స అందించడానికి భద్రాచలంలోనే సూర్య హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని, నిరుపేదల సేవే భగవంతుని సేవగా భావించి అందరికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందిస్తున్నామని మీరందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, తదుపరి డాక్టర్ %చీ.ూ% పవన్ రెడ్డి మాట్లాడుతూ షుగర్ వ్యాధిగ్రస్తులు సరైన ఆహార నియమాలు పాటిస్తూ సక్రమంగా డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడినట్లయితే షుగర్ గాని బీపీ గాని కంట్రోల్లో ఉంటాయి వాటి వల్ల ఇతర జబ్బులు వచ్చే అవకాశం ఉండదు. షుగర్ మరియు బిపి కంట్రోల్ లో లేకపోతే కిడ్నీ వ్యాధి బారిన ఇప్పుడు ఎక్కువమంది పడుతున్నారని. వైద్యంలో అనేక ఆధునిక సౌకర్యాలు ఉన్నాయని ఎవరు ఎలాంటి జబ్బులకు భయపడవలసిన అవసరం లేదని తెలియజేశారు. భద్రాచలం పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేస్తున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దరిదాపు 300 మంది రోగులను డాక్టర్లు పరీక్షించి వారికి తగు సలహాలు సూచనలతో పాటు సుమారు నాలుగు లక్షల రూపాయల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సూర్య హాస్పిటల్ సిబ్బంది మరియు ఇతర గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు..






# రైతుల పంటలకు చట్టబద్ధ కొనుగోలు ప్రకటించాలి

**హుజూర్ నగర్ రూరల్ , మార్చి 2, తెలంగాణవీణ**

రైతులు పండించిన పంటలకు  ప్రభుత్వం నిర్ణీత మద్దతు ధర ప్రకటించి  చట్టబద్ధంగా కొను గోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంభాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం హుజూ ర్ నగర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం అనుమాల లింగ య్య భవన్లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పట్టణ, మండల మహా సభలను అరుణ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించిన సందర్భంగా  ఆయన మాట్లాడుతూ రైతులు అన్ని రకాల పంటల కు ఉత్పత్తి ఖర్చుకు 50% అదనంగా కలిపి మద్దతు ధరలను స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటల సాగుకు ముందుగానే రైతు భరో సా మొత్తాన్ని రైతుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఎంతోమంది  రైతులకు 500 రూపా యలు పంట బోనస్ అందలేదని తక్షణమే అందించాలని  ప్రభుత్వం డిమాండ్ చేశారు. కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ మాట్లాడుతూ కౌలు రైతుల్ని గుర్తించి అన్ని పథకాలను అమలు చేయాలని  ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం మాజీ నాయకులు ఎల్లావుల రాములు మాట్లాడు తూ పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభ కు అధ్యక్ష వర్గంగా జక్కుల రమే ష్, పోనుగుపాటి వాసుదేవరావు వ్యవహరించారు. మహాసభకు ప్రారంభం ముందుగా అమరజీవి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ తో పాటు అమర రైతులకు ఒక్క నిమిషం పాటు మౌనం పాటించి వారికి నివాళు లర్పించారు,ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఎం. వెంక టేశ్వర్లు, రైతు సంఘం నాయకు లు గుం డు వెంకటేశ్వర్లు,ఎల్లావు ల రమేష్, మామిడి నరసయ్య, కందుల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, జక్కుల శ్రీనివాస్ ఎల్లావుల ఉమ,చెన్నగాని సైదు లు, జడ వెంకన్న, బత్తిని మల్లయ్య, కుడితొట్టి స్వామి సతదితరులు పాల్గొన్నారు.




మొదటి పేజీ తరువాయి

## వరంగల్‌లో ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

# కీలక వ్యాఖ్యలు

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మామునూరులో టెర్మినల్ భవనాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్నామని పేర్కొన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణం జరిగితే కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం మాత్రమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని, ఉత్పత్తుల రంగానికి లాభం చేకూరుతుందని ఆయన అన్నారు.అత్యధిక జనాభా ఉన్న చిన్న చిన్న నగరాల్లో సైతం నూతన ఎయిర్‌పోర్టులను నిర్మిస్తున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. తెలంగాణలో కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం వద్ద, నిజామాబాద్‌లోని జక్రాన్ పల్లి లో కూడా నూతన విమానాశ్రయాలను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదన వచ్చాయని పేర్కొన్నారు. వాటి అనుకూలతపై విమానయాన శాఖ సర్వే నిర్వహిస్తుందని అన్నారు. 2008లో హైదరాబాద్‌లోలోని శంషాబాద్ సమీపంలో జీఎంఆర్ సంస్థ ద్వారా అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు జరిగిందని, 150 కిలోమీటర్ల లోపు రాబోయే 25 ఏళ్ల వరకు ఎలాంటి విమానాశ్రయాలు ఏర్పాటు చేయకూడదని అప్పట్లో షరతులు విధించడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే ఇటీవల జీఎంఆర్ సంస్థ జనరల్ బాడీ మీటింగ్‌లోచర్చించి వారి తరఫు నుంచి క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకున్నామని తెలిపారు.కేంద్ర గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అప్పటి కేంద్ర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కలిసి వరంగల్ లో ఎయిర్ పోర్టు నిర్మించాలని పలుమార్లు కోరడం జరిగిందని గుర్తుచేశారు. తెలంగాణలో అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయని, ఇక్కడ సంస్కృతి ఎంత గొప్పదని ఆయన అన్నారు. ముఖ్యంగా రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు కోసం జరిగిన ఓటింగ్ లో మొదటిసారి ఓటమి గురయ్యామని, రామప్ప గుడికి దగ్గరలో ఎయిర్ పోర్ట్ లేకపోవడమే ఇందుకు కారణమని తెలిసిందన్నారు. దాంతో అప్పట్లోనే త్వరలో తాము వరంగల్ లో నూతన ఎయిర్ పోర్ట్ నిర్మిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలు దేశాలకు హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. హామీలకు ఆయన ప్రస్తుతం మామునూరులో నూతన ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ద్వారా తెలంగాణకు తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున ప్రధాని మోదీకి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

మొదటి పేజీ  తరువాయి

# రేవంత్ రెడ్డీ... నీకు చేతనైతే చంద్రబాబుపై యుద్ధం ప్రకటించు

కార్మికులు వద్దని వారిస్తున్నా వినకుండా వారిని మృత్యుకుహరంలోకి నెట్టారని మండిపడ్డారు. కార్మికుల ప్రాణాలు బలితీసుకుని ఇప్పుడు కుహనా ఏడ్పులు ఏడుస్తున్నారని ధ్వజమెత్తారు. నీకు నిజాయతీ ఉంటే ఎస్ఎల్బీసీ ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులు ఎవరో తేల్చాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. పచ్చి అబద్ధాలు మాట్లాడడం, నోటికి వచ్చినట్టు కారుకూతలు కూయడం ఇక ఆపేయాలని... ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే పనులు జరగవని, ఒళ్లు వంచి పనిచేస్తేనే పనులు జరుగుతాయని తెలిపారు. 15 నెలలైనా నీకు జ్ఞానోదయం కాకపోవడం తెలంగాణ దౌర్భాగ్యం అని హరీశ్ రావు పేర్కొన్నారు. “కేసీఆర్ హయాంలో ప్రాజెక్టుల పనులు ఆగలేదు కాబట్టే రేవంత్ రెడ్డి అప్పుడేమీ మాట్లాడలేకపోయాడు. నిధులు ఖర్చు చేయకుండానే 11.48 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు జరిగాయా? 2014 నుంచి 2023 వరకు రూ.3,900 కోట్లు ఖర్చు చేసి 11.48 కిలోమీటర్ల మేర టన్నెల్ తవ్విన విషయాన్ని ఎందుకు దాచిపెడుతున్నారు? కేసీఆర్ అంటే పచ్చని పంట పొలాలు... రేవంత్ రెడ్డి అంటే పచ్చి అబద్ధాలు అని ప్రజలకు కూడా అర్థమైంది. మేం పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రితో సత్సంబంధాలు కొనసాగించాం... అంతే తప్ప పక్క రాష్ట్ర సీఎం తరఫున సూట్ కేసులు మోయలేదు. ఏపీ సీఎం చంద్రబాబు రోజుకు 10 వేల క్యూసెక్కులు తరలించుకుపోతున్నాడు... ప్రశ్నిస్తున్న మాపై రంకెలు వేయడం కాదు... నీకు చేతనైతే చంద్రబాబుపై యుద్ధం ప్రకటించు. బీజేపీతో పగలు కుస్తీ... రాత్రి దోస్తీ. ఎస్ఎల్బీసీ టన్నెల్ సందర్శనకు వచ్చిన బీఆర్ఎస్ నేతలను ఎందుకు ఆపారు? బీజేపీ నేతలను ఎలా స్వాగతం పలికారు?” అంటూ హరీశ్ రావు విమర్శనాస్త్రాలు సంధించారు.

# ఒత్తిడి లేకుండా చక్కగా చదివి మంచి మార్కులు సాధించాలి

## - ఎం డి ఆర్ పాఠశాల చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి

**హుజూర్ నగర్ రూరల్ , మార్చి 2,తెలంగాణవీణ**

రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఒత్తిడి లేకుండా ప్రణాళికా బద్ధంగా చదివి  మంచి మార్కులు సాధించి ఉన్నత చదువుల వైపుగా ముందుకు సాగాలని ఎమ్ డీ అర్  ఉన్నత పాఠశాల చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్ డీ అర్ పాఠశాల లో పదవ తరగతి  విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మేరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టంగా భావించకుండా బాధ్యత తో చదువుకొని భవిష్యత్ లో ఉన్న త స్థానాల కు ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వ హించిన పలు సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఆహుతులను తల్లిదండ్రులను ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపల్ నలభోలు భూపా ల్ రెడ్డి, ఎ ఒ.పింగళి నర్సిరెడ్డి ఉపాద్యాయులు విద్యా ర్థులు పాల్గొన్నారు.




# నాలుగు నిమిషాల్లో 30 లక్షల నగదును దొంగలించిన దుండగులు

**ఇబ్రహీంపట్నం  02  మర్చితెలంగాణవీణ**

రంగారెడ్డి జిల్లా, ఎస్ బి ఐ. ఏటీఎం మిషన్ ని కట్ చేసి 30 లక్షలు నగదు దొంగిలించారు ఈ సంఘటన మహేశ్వరం మండలం రావిరాల గ్రామంలో  చోటుచేసుకుంది మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి  తెలిపిన వివరాల ప్రకారం  రావిరాల గ్రామంలో శనివారం రాత్రి సమయంలో  ముఖానికి మాస్కులు ధరించి  కారులో వచ్చి ఏటీఎంలోని సీసీ కెమెరాల పైన స్ప్రే కొట్టి ఎమర్జెన్సీ సైరన్ మోగకుండా  వైర్ కట్ చేసి  గ్యాస్ కట్టర్ తో ఎటిఎం మిషన్ కట్ చేసి కట్టర్ ఇనుప రాడ్లతో   దొంగలు 30 లక్షల నగదును కేవలం నాలుగు నిమిషాల్లోనే దొంగలించారని  సిసి ఫుటేజ్ ద్వారా తెలుసుకొని దొంగల్ని పట్టుకోవడానికి  నాలుగు  ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసినట్లు త్వరలోనే దొంగలను పట్టుకుంటామని  మహేశ్వరం డిసిపి.సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి. కిపివి రాజు, తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం

ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు మండు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు మత్తడి దుంకింది. మిడ్ మానేరు, అప్పర్ మానేరు నింపడంతో ఎర్రటి ఎండల్లో కూడా వాగులు చెరువులను నింపి రైతులను కాపాడుకున్నం. సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లను వదిలి పెట్టకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తాం. ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని కేటీఆర్ హెచ్చరించారు.కేసీఆర్ మీద కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి కానీ రైతులను గోస పెట్టొద్దు. ఇప్పటికే 450 మంది రైతులను రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతుబంధును కూడా వేయడం లేదు. ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు నీళ్లు ఇచ్చే తెలివి లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయి.. నిధులేమో ఢిల్లీకి పోతున్నాయి.. నియామకాలు ఏమో గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడుకోవడానికి వెంటనే నీళ్లను విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఒక్క టీఎంసీ నీళ్లను మల్కపేట రిజర్వాయర్‌కు వదిలిపెట్టాలని కోరుతున్నాము. తాగునీటి అవసరాలకు మూడు టీఎంసీలు మాత్రమే కావాలి. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదు. ఇంకా 13 టీఎంసీల నీళ్లు మిడ్ మానేరులో ఉంటాయి. రైతులకు నీళ్లు విడుదల చేయకపోతే అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తాం. రైతులు గుండె ధైర్యంతో ఉండి వ్యవసాయాన్ని కొనసాగించాలని కేటీఆర్ సూచించారు.

మొదటి పేజీ  తరువాయి

# బొలీవియాలో రెండు బస్సులు ఢీ.. 37 మంది మృతి

**లాపేజ్:**

బొలీవియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం ఉదయం (స్థానిక కాలమానం ప్రకారం) రెండు బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో 37 మంది చనిపోయారు. మరో 39 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద స్థలంలో మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోవడంతో ఘటనా స్థలంలో భీతావహ పరిస్థితులు ఏర్పాడ్డాయి. క్షతగాత్రులకు ఉయునిలోని నాలుగు దవాఖానల్లో చికిత్స అందిస్తున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.శనివారం ఉదయం 7 గంటలకు ఉయుని, కొల్చాని రహదారిపై రెండు బస్సులు ఢీకొన్నాయని, ఒకటి లోయలోకి దూసుకెళ్లినట్లు వెల్లడించారు. కాగా, జనవరిలో ఫొటోసీ, ఒరురో మధ్య 800 మీటర్ల లోయలో బస్సు పడిపోయింది. ఈ ప్రమాదంలో 30 మందికిపైగా మృతిచెందారు.

మొదటి పేజీ  తరువాయి

# ఇది ఒక విపత్తు...

ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలను పరిశీలించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇది ఒక విపత్తు... అందరం కలిసి సానుభూతి ప్రకటించాల్సిన సమయం అని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో చిక్కుకుపోయిన 8 మంది కుటుంబాలను ఆదుకుంటామని ప్రకటించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులను హెలికాప్టర్ లో హుటాహుటీన అక్కడికి పంపానని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రతి నిమిషం సమీక్షిస్తూనే ఉన్నానని, ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నానని తెలిపారు. సహాయక చర్యల్లో 11 కేంద్ర, రాష్ట్ర సంస్థలు పాలుపంచుకుంటున్నాయని వివరించారు. కాగా, గతంలో దేవాదుల వద్ద ప్రమాదం జరిగితే తొమ్మిదేళ్లయినా ఆ ఐదుగురి మృతదేహాలు లభ్యం కాలేదని రేవంత్ రెడ్డి వివరించారు. “ఎస్ఎల్బీసీ వద్ద ప్రమాదం జరిగితే ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు రాలేదని ప్రశ్నిస్తున్నారు. మరి హరీశ్ రావు దుబాయ్ వెళ్లి రెండ్రోజులు ఎంజాయ్ చేయలేదా? హరీశ్ రావు ప్రయాణ వివరాలు తీయండి... దుబాయ్ వెళ్లాడో, లేదో తెలుస్తుంది” అని అన్నారు.

మొదటి పేజీ  తరువాయి

# చెన్నైలో ఇళయరాజా నివాసానికి వెళ్లిన సీఎం స్టాలిన్

సంగీత జ్ఞాని ఇళయరాజా మార్చి 8వ తేదీన లండన్ లో భారీ సింఫనీ నిర్వహించబోతున్నారు. ఆసియాకు చెందిన వారు గతంలో ఎవరూ సింఫనీ నిర్వహించిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేడు చెన్నైలో ఇళయరాజా నివాసానికి వెళ్లారు. లండన్ లో భారీ ఆర్కెస్ట్రా ప్రదర్శనకు ధైర్యంగా ముందుకొచ్చారంటూ ఇళయరాజాను స్టాలిన్ అభినందించారు. ప్రపంచవ్యాప్త తమిళ ప్రజల సంగీత శ్వాస... ఇళయరాజా అని అభివర్ణించారు. ఈ సందర్భంగా స్టాలిన్... శాలువా కప్పి ఇళయరాజాను సత్కరించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తనను కలవడం పట్ల దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఎంతో బిజీ షెడ్యూల్ లో కూడా సీఎం స్టాలిన్ తన నివాసానికి రావడం, కొంతసేపు తనతో ముచ్చటించడం సంతోషం కలిగించిందని పేర్కొన్నారు. సంగీతం పట్ల ముఖ్యమంత్రి స్టాలిన్ అభిరుచి తనను ఆనందానికి గురిచేసిందని తెలిపారు.

# రంజాన్ మాసం ప్రారంభోత్సవ  శుభాకాంక్షలు మేడి ప్రియదర్శిని

**తెలంగాణవీణ ఉమ్మడి నల్లగొండ**

**జిల్లా బ్యూరో మార్చి 02**



ఉమ్మడి నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరసోదరీమణులకు  రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు,దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు.సేవా దృక్పథానికి,సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతీ కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరియలని ఆమె ఆకాంక్షించారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# సంసారమని మండపానికి శివుడే మూలాధారం..., లక్ష్మీ కటాక్షానికి ఆరు గుణాలు వదులుకోవాలి...

## శ్రీశ్రీశ్రీ గణపతి సచ్ఛిదానంద స్వామీజీ...





**తెలంగాణవీణ, హైదరాబాద్ :**

మానవ సంసారం అనే మండపానికి మూలాధారం ఆ పరమశివుడేనని సర్వపాప లను హరించేవాడు సైతం ఆ పరమ శివుడేనని అవధూత దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ అవధూత గణపతి సచ్చిదానంద స్వామీజీ పేర్కొన్నారు.లోక కళ్యాణం కోసం ఆ మహా రుద్రుడికి అవధూత దత్త పీఠ ఆశ్రమంలో మహా రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ శివ నామస్మరణ తోనే సకల శుభాలు కలుగుతాయని ఆ పరమశివుడు భక్తులకు తల్లి, తండ్రి, గురువు అని భక్తుల కష్టాలు తీరుస్తారన్నారు. శివ నామస్మరణ తోనే మానవ తప్పిదాలు తొలగిపోయి పాపాలు హరించబడి దయా, దాన గుణాలు ప్రాప్తిస్తాయన్నారు. సకల బాధలను తొలగించి తల్లి లాంటి హృదయం కలిగిన బోలా శంకరుడు సాంబ శివుడు భక్తులకు కైంకర్యం కలిగి స్తాడని బోధిం చారు. రుద్రాక్ష రూపేనా శివ దర్శనం ప్రాప్తియే అని ఆయన ఉద్భో దించారు. రుద్రాక్షను దర్శనం చిన్నతమాత్రాల రుద్రాక్ష మెడలో వేసుకున్నంత మాత్రాన స్వామి వారి కైంకర్యం లభించడంతోపాటు స్వామి




వారికున్న బోలా శంకర తత్వం అలవర్చు తుందన్నారు. తద్వారా చెడు అలవాట్లను చెడును వదిలి మంచి బాటలో మానవుడు నడిచే అవకాశం ఉందన్నారు.. సహజ మానవులలో ఆరు గుణాలను జయించినప్పుడే మానవజన్మ సార్థకత సిద్ధిస్తుందన్నారు. ప్రతి నిద్రలోలుడు అలక్ష్మీ కారకుడు అవుతాడని,అతిగా నిద్రపోవడం మానుకోవాలనీ, ప్రతిగా నిద్రపోవడం తామస గుణ లక్షణం అన్నారు. ఇతరుల పట్ల గురుసుగా మాట్లాడడం మానుకోవాలని, మంగళప్రదమైన మాటలు మాత్రమే ఉచ్చరించాలన్నారు, అమంగళమైన దురుసు మాటలు ఆడిన ఇంట్ల లక్ష్మి ఉండబోదన్నారు. ధైర్య సాహస శ్రీ అని తెలిపారు. అధైర్యవంతునికి లక్ష్మి చేయూతనివ్వదు అన్నారు. కోపము క్రోధాన్ని త్యజించాలన్నారు. కోపం కొద్దిసేపు ఉండడం, క్రోధం శాశ్వతంగా ఉండడం అనే లక్షణాలను వీడినప్పుడే లక్ష్మీ కటాక్షం సంపూర్ణమవుతుందన్నారు. బద్ధకత్వాన్ని విడనాడాలని, దీర్ఘ సూత్రాన్ని అనగా అతిగా ఆలోచించడం మానుకోవాలని స్వామీజీ ఈ సందర్భంగా భక్తులకు తెలిపారు. ధార్మిక చింతన భర్తీ మార్గం ద్వారానే మానవ జీవితానికి సార్ధకత లభిస్తుందని ఉద్భోదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.

**తెలంగాణ వీణ, చేగుంట**

చేగుంట సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన జలల్ పూర్ శంకర్ కూతురు వివాహానికి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్,దాసోజ్ కృష్ణ మూర్తి,జనార్ధన్ గౌడ్,మ్యాకల నాగరాజు,తలారి లింగం,సోమ సత్యనారాయణ,బుజెందర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## పలు శుభకార్యాలకు హాజరైన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి. కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ నిట్టు శ్రీశైలం

**ఇబ్రహీంపట్నం 02 మార్చితెలంగాణవీణ**

రంగారెడ్డి జిల్లా, ఈరోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం. ఉప్పరిగూడ గ్రామం కే.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిట్టు లింగమ్మ నిట్టు దానయ్య కుమారుడు నవీన్ కుమార్ వివాహము మానస వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి. కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్. నిట్టు శ్రీశైలం, కుటుంబ సమేతంగా రాచకొండ మైలారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం చైర్మన్. బిట్ల వెంకట్ రెడ్డి, ఇస్మాల్ ఖాన్ గూడ మాజీ సర్పంచ్ గొంగళ్ల మాధవి బాలేష్, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్. నిట్టు కృష్ణ, దండుమైలారం మాజీ సర్పంచ్ రవ-నమోని మల్లీశ్వరి జంగయ్య, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్. మంగ వెంకటేష్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంగ ఐలేష్, సహకార బ్యాంకు డైరెక్టర్ దాసరి గణేష్, మాజీ వార్డు సభ్యుడు బొల్లం జంగయ్య యాదవ్, నిట్టు నర్సింహ, రవనమోని రాజు, మేకల శ్రీరాములు, బీర్ల రమేష్, నిట్టు జంగయ్య, పిట్టల బాలు, ఉదారి రమేష్, తదితరులు హాజరయ్యారు.

## లాలాపేట్ ప్రధాన రోడ్డుపై హలీమ్ సెంటర్ ను ప్రారంభించిన తీగుళ్ల రామేశ్వర్ గౌడ్

**తెలంగాణ వీణ, హైదరాబాద్..**

లాలాపేట్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో రంజాన్ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన హలీం సెంటర్ ను మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తనయుడు తీగుళ్ల రామేశ్వర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సునీల్ ముదిరాజ్, నాగేశ్వర్గౌడ్, వేణుగోపాల్రెడ్డి,చింతల కృష్ణస్వామి, హనుమత్ యాదవ్, రాజనర్సింహ, జునియాద్, స్మితగౌడ్, విజయ, విద్యా, లత, లక్ష్మి, రాజేష్ వంజరి వెంకటేష్, గౌస్, అహ్మద్ పాల్గొన్నారు.








# నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతాం....

## యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలి....

## వలి ఉల్లా ఖాద్రీ,ఏఐవైఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు.

**తెలంగాణవీణ , కుషాయిగూడ :**

నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామని,యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ అన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమావేశం అదివారం ఈసీఐఎల్ లోని లయన్స్ క్లబ్ హాల్ లో నిర్వహించారు . ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీలి మాట్లాడుతూ నేటి యువత రాజకీయాలకు రావాలని అన్నారు. ప్రస్తుతం దేశంలో కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో విభజన రాజకీయాలకు తెరలేపుతున్నారు. ఈ తరుణంలో యువత కులాలు మతాలకు అతీతంగా ఐక్యమత్యంగా ఉండాలన్నారు. చెడు రాజకీయాలను, ధన రాజకీయాలను భూస్థాపితం చేస్తూ సమసమాజ స్థాపన కోసం కృషిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందన్నారు. ఏడాదిలో 55,143 ఉద్యోగాలను మాత్రమే రేవంత్ ప్రభుత్వం భర్తీ చేసిందని, రాష్ట్రంలో 1,91,126 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పీఆర్సీ కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 1.32 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని గత ప్రభుత్వం ప్రకటించింది. కానీ 40 వేల ఉద్యోగాల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్లు విడుదలయ్యాయన్నారు. అటు కేంద్రంలో బీజేపీ...రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులున్నా నియామకాలను మాత్రం చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. పాలకులు అనుసరిస్తున్న తీరుపై నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ






కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రచారార్భాటాలకు ఇస్తున్న ప్రాధాన్యత ఉద్యోగాల భర్తీపై లేదన్న విమర్శలు వస్తున్నాయన్నారు. పేరుకు మాత్రమే జాబ్ క్యాలెండరు ప్రకటించిందని వారు విమర్శించారు. యూత్ డిక్లరేషన్లో జాబ్ క్యాలెండర్తోపాటు నిరుద్యోగ భృతి రూ. నాలుగు వేలు ఇస్తామని ప్రకటించిందని, విద్య, ఉపాధి కల్పనకు యూత్ కమిషన్ను ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారన్నారు.యూత్ కమిషను వెంటనే ఏర్పాటు చేయాలని, ఆ కమీషన్ కు 1000కోట్ల గ్రాంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రాయితీలతో నెలకొల్పిన పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దాన్ని అమలు చేయాలన్నారు. కోర్టు వివాదాలు, న్యాయ వివాదాలు లేకుండా ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. విభజన హామీల అమలు కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి. ఉద్యోగాలు పొందలేని యువతకు ఆర్థిక సహకారం చేసేందుకు రూ.వెయ్యి కోట్లతో యూత్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. హామీలను అమలు చేయాలని ప్రశ్నించే నిరుద్యోగులపై బీఆర్ఎస్ తరహాలోనే నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని మానుకోవాలి లేదంటే యువత ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. సెమినార్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ కునుకుంట్ల శంకర్, లింగం రవి, వెంకటేశ్వర్లు,నానబాల రామకృష్ణ, టి.సత్య ప్రసాద్, శ్రీమాన్, బిజ్జ శ్రీనివాసులు, యుగంధర్,రాష్ట్ర సమితి సభ్యులు ఆర్.బాలకృష్ణ, ఎల్లంకి మహేష్, శ్రీనాథ్ రెడ్డి, మొగిలి లక్ష్మణ్, సురేందర్, షేక్ మహమూద్, రాజ్ కుమార్, శివకుమార్, చంద్రశేఖర్, చిరంజీవి, మానస్ కుమార్, మార్కపూరి సూర్య, మస్క సుధీర్లతో పాటు పలు జిల్లాల సభ్యులు పాల్గొన్నారు.

# వనపర్తి లో సీఎంకు ఘనస్వాగతం

## - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





**నాగర్ కర్నూల్,మార్చ్ 02, తెలంగాణవీణ**

వనపర్తి నియోజకవర్గ పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆదివారం ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే లు తుడి మెగా రెడ్డి, జిఎంఆర్, ఈర్లపల్లి శంకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,డిసిసిబి చైర్మన్ రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి నేరుగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఆలయ అదనపు పనులకు శ్రీకారం చుట్టారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వివిధ అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం , మండలములలో రూ. 40 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, నూతన ప్రభుత్వ ఆసుపత్రి భావన నిర్మాణానికి రూ. 203.95 కోట్లతో, నూతన ఐటీ టవర్ భవన నిర్మాణానికి 22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ. 47.50 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, 30 పడకల ఆస్పత్రి భావనము (పెబ్బేర్) నిర్మాణపు పనులకు రూ. 11.20 కోట్లు, శ్రీరంగాపూర్ ఆలయానికి పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు 1.5 కోట్లు, వనపర్తి నియోజకవర్గంలో గిరిజన ఆవాసాల అభివృద్ధి పనులకు రూ. 22.67 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్య మంత్రి శంకుస్థాపనలు చేశారు. దీనితోపాటు కాసిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సమగ్ర సర్వే పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, వివిధ శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ

**తెలంగాణ వీణ, హైదరాబాద్..**

సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు లింగిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాచిగూడ మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, మహాసభ మాజీ అధ్యక్షుడు చంద్రమోహన్, మణికొండ రమేష్ హాజరయ్యారు. లింగిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ సికింద్రాబాద్ లో పేద మున్నూరు కాపు విద్యార్థులకు దృష్టిలో పెట్టుకొని ఉచిత నోటు పుస్తకాల చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందితెలిపారు.నోట్ పుస్తకాల పంపిన అనంతరం భోజన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కోసం సంఘం కమిటీ, సంఘం నాయకులు ఆర్థిక సాయం అందజేశారని తెలిపారు. మున్నూరు కాపు పేద విద్యార్థుల కోసం సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో చీరాల శ్రీనివాస్,సతేందర్, ఘర్ష మోహన్,సిరిగిరి పవన్, మాడ ప్రమోద్, బిల్లా కంటి రవికాంత్, కొవ్వూరు వేణుగోపాల్, శతందర్, ఆర్కపల్లి హరికృష్ణ, కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.




# ఎస్ ఎల్ బి సి దుర్ఘటనలో చిక్కుకున్న ఎనిమిది మంది

### గుర్తించిన విషయంలో వాస్తవాలు బయటికి రాలేదు

### తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి

**నాగర్ కర్నూల్తెలంగాణవీణ**

ఎస్ ఎల్ బి సి దుర్ఘటనలో చిక్కుకున్న ఎనిమిది మందిని రాడార్ అనే పరికరం ద్వారా గుర్తించిన విషయంలో వాస్తవాలు బయటికి రాలేదని ఆ ప్రదేశాలలో తవ్వకాలు జరిపినప్పటికీ ఇతర పరికరాలు బయటపడ్డాయి కానీ అవశేషాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 9వ రోజు సీఎం రేవంత్ రెడ్డి ఎస్ ఎల్ బి సి ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి సంబంధిత 11 బృందాల ఉన్నతాధికారులతో రివ్యూ సమావేశం దాదాపు గంటకు పైగా నిర్వహించారు. అనంతరం ఎస్ఎల్బీసీ ముఖద్వారం వద్ద మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..2004 సం. 32 కిమీ టన్నెల్ పూర్తయ్యింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఈ ప్రాజెక్ట్ మరింత వేగంగా పూర్తయ్యి ఫ్లోరైడ్ బాధిత నల్గొండ ప్రజలకు న్యాయం జరుగుతుంది అని భావించామని, కెసిఆర్ ప్రభుత్వం లో కేవలం రెండు మూడు కిలోమీటర్లు మాత్రమే పనులు చేసి ఎలాంటి నిధులు కేటాయించకుండా ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం మండిపడ్డారు. గత ప్రభుత్వమే సంస్థకు బిల్లులు చెల్లించకపోగా, తిరిగి కంపెనీ కరెంట్ సరఫరా చేయలేదని వసూళ్లకు పాల్పడిందిన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే...**

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే... ఎలాగైనా ఈ %టూదీజ% టన్నెల్ ను పూర్తి చేసి నల్గొండ ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి కంపెనీకి పెండింగ్ లో ఉన్న బిల్లులు ఇస్తూ, టిబిఎం రిపేర్ కారణంగా దాని పరికరాలను అమెరికా నుండి తెప్పించి పనులు ప్రారంభించామన్నారు. కానీ అనుకొని ఘటనతో ఈ వైపరీత్యం దాపురించిందన్నారు. విపత్తు వచ్చినప్పుడు ప్రభుత్వం అయినా ప్రతిపక్షం అయినా పరిష్కారం కోసం కృషి చేయాలి, సలహాలు సూచనలు చేయాలని దరిద్రపు రాజకీయ విమర్శలు కాదన్నారు. రాష్ట్ర, కేంద్ర అన్ని రకాల రెస్క్యూ ఏజెన్సీలు లోపల చిక్కుకు పోయిన 8 మంది కోసం అలుపెరగకుండా గాలింపు చర్యలు చేపడుతున్నాయన్నారు.

ఆ 11 ఏజెన్సీలు తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రిగా నేను వారిని అభినందిస్తున్నన్నారు

**మరికొంత సమయం పడుతుంది..**

సొరంగంలో చిక్కుకుపోయిన వారిని రక్షించే చర్యలు కొనసాగుతూనే ఉన్నాయని వారిని గుర్తించేందుకు మరో రెండు మూడు రోజులు ఈ సమస్య పరిష్కారానికి ఈ తొమ్మిది రోజుల ప్రయత్నాలలో రెస్క్యూ బృందాలు అధికారులు ఒక ప్రాథమిక అంచనాకు మాత్రమే వచ్చారన్నారు. లోపల తీసిన మట్టిని బయటకు పంపడం సాధ్యం కావడం లేదు కన్వేయర్ బెల్ట్ రేపు రిపేర్ అయితే పని మరింత వేగంగా జరుగుతుంది. కాగా... ఇప్పటి వరకు రెస్క్యూ సిబ్బంది ప్రమాదపు అంచనా, మిస్ అయిన వారి గుర్తింపు లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయినా పూర్తి స్థాయి పరిష్కారానికి రాలేదన్నారు.

**అందరూ కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలి...**

గతంలో జెన్కో ఫైర్ యాక్షిడెంట్ సమయంలో పీసీసీ అధ్యక్షుడు గా ఉన్న నన్నే గత ప్రభుత్వం నుమతించలేదు. ఉప్పునుంతల పిఎస్ లో ఉంచిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. దేవాదుల ప్రాజెక్టు ఇష్యులో రానివ్వలేదు. కానీ మా ప్రజా ప్రభుత్వంలో అందరినీ వచ్చి చూసేందుకు అనుమతించాం. ఇది ఒక దురదృష్టకరమైన సంఘటన. ప్రభుత్వం ఎక్కడా వెనకడుగులు వేసేది లేదు. ఇంకా దృఢనిశ్చయంతో ప్రాజెక్ట్ పూర్తయ్యేందుకు కృషి చేస్తామన్నారు. మేము ఎవరిని నిర్బందించలేదు. ప్రతిపక్షాలు మమ్మల్ని తప్పు పట్టే పద్ధతి మంచిది కాదన్నారు.

**రోబోలను వాడండి... సిఎం**

ఇప్పటికీ జరిగిన ప్రమాదం చాలు. రెస్క్యూ సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా అవసరమైతే రొబో లను కూడా తెప్పించి వీలయినంత త్వరగా సమస్య పరిష్కరించాలని సిఎం అధికారులకు ఆదేశించామన్నారు. రెస్క్యూ ఆపరేషన్లు పనిచేస్తున్న ఏజెన్సీలు వారి పనితీరు అభినందనీయమని.. మనమందరం ఈ విపత్కర సంఘటన నుండి వారిని కాపాడేందుకు మీడియా ప్రతిపక్షాలు అందరూ పూర్తిగా సహకరించాలని కోరారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గత తొమ్మిది రోజులుగా జరిగిన సంఘటనపై ప్రత్యక్షంగా ఉండి సమీక్షలు చేస్తూ ముందుకు వెళ్తున్న తరుణం నాకంటే ఉత్తంకే ఎక్కువ అనుభవం ఉన్నదని సైన్యంలో పనిచేసిన అనుభవంతో దేశ అంతర్జాతీయ అనుబంధ సంఘాలతో చర్చలు జరిపి రిస్క్యూ ఆపరేషన్ లో పాల్గొనేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ సంఘటనపై సీఎం సందర్శించలేదని ప్రతిపక్ష నాయకులు కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి మాట్లాడిన తీరును కొట్టి పారేస్తూ మీరు ఎక్కడ పండుకున్నారని సీఎం ప్రశ్నించారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారం కోసం ఉన్నతంగా ఆలోచన చేసి మంచి సలహాలు ఇస్తే మంచిదన్నారు.

**నల్లమల్ల లో భూతంతో వైద్యం చేయించాలి..**

విపత్కర సంఘటనపై ప్రతిపక్ష నాయకులు అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని, వారికి నల్లమల లో ఉన్న భూతాలతో వైద్యం చేయిస్తే వాళ్ల మెదల్లో పేరుకుపోయిన భూతం తొలగిపోతుందని సీఎం చమత్కరించారు.

# ఏస్ఎస్ఎస్ యువసేన ఆధ్వర్యంలో రక్తదానం

**తెలంగాణ వీణ/నాచారం:**

ఒకరి రక్తం దానంతో కొందరి ప్రాణాలను కాపాడుకోవచ్చునని రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎస్ఎస్ఎస్ యువసేన వ్యవస్థాపకుడు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి ఉత్సవాలను ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో వారం రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఎస్ ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా పట్నం సునీత మహేందర్ రెడ్డి, బసవరాజు శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాదరావు రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద ఎత్తున విచ్చేసి పాల్గొన్న యువకులను, సహకరించిన కార్యకర్తలను నాయకులను రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచినా ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎలైట్ నాచారం అధ్యక్షుడు మామిడాల రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్ రెడ్డి, ఎస్ఎస్ఎస్ యువసేన సభ్యులు కిషోర్ రెడ్డి, కరుణాకర్ ,సాయిచంద్, ఆరెల్ల శ్రీధర్, అక్షంత్ పడాల, రాజేష్, సాయి కుమార్, రాజశేఖర్, ఉదయ్, కృష్ణ, ఆనంద్, సెబాస్టియన్, కమల్, జెస్సీ, ఆంద్రూ,సన్ని, యశ్వంత్, మహేష్, సృజల్ తధితరులు పాల్గొన్నారు.





# ఉప్పల్ నియోజకవర్గం కు భారీగా నిధులు...

## కాంగ్రెస్ ఇంచార్జి మందమూల పరమేశ్వర్ రెడ్డి..

**తెలంగాణ వీణ ఉప్పల్**

ఉప్పల్ నియోజకవర్గం కు స్థానికంగా ఉన్న నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందమూల పరమేశ్వర్ రెడ్డి సుమారు గా 99 లక్షల రూపాయలు సి. సి రోడ్ల నిమిత్తము ప్రభుత్వం తో మాట్లాడి నిధులు మంజూరు చేయించారు. డివిజన్ లోని శ్రీ రమణ పురం, టీవీ కాలనీ లో గత కోన్ని రోజుల నుండి కాలనీ వాసులు రోడ్డు సరిగ్గా లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడేవారాణి ఇక వారి కష్టాలు త్వరలో తిరిపోతాయాన్ని అన్నారు. అలాగే ఆదివారం రోజున కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను అందచేశారు.



# మిల్క్ సప్లయి వెహికల్స్ ఓనర్స్ సమస్యలు పరిష్కరిస్తా- చైర్మెన్ గుత్త అమిత్రెడ్డి

**తెలంగాణ వీణ/తార్నాక:**

విజయ డెయిరీ పాలు సరఫరా చేసే వాహనాల ఓనర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని విజయ డెయిరీ చైర్మెన్ గుత్త అమిత్రెడ్డి హామీ ఇచ్చారు. విజయ డెయిరీ కాంట్రాక్టర్లకు రాత్రి వేళలలో మిల్క్ సప్లయ్ చేసే వాహనదారులకు సమస్య తలెత్తింది. ఈ విషయమై తార్నాక మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు చైర్మెన్ను కలిసి వారి సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. డెయిరీలో కొత్తగా టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టలతో వారు ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మెన్కు వివరించారు. దీనిపై చైర్మెన్ సానుకూలంగా స్పందించి వెహికల్ ఓనర్ళ్కు కొంత గడువు ఇచ్చారు. చైర్మెన్ను కలిసిన వారిలో తార్నాక మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. బాల్రాజు, ప్రధాన కార్యదర్శి అమీద్ ఖాన్, కొరపాక అంజన్న. బాబు, శ్రీనివాస్, హుస్సేన్, రాజు, అబ్దుల్ తదితరులున్నారు.



# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న నిలుగొండ వెంకటేష్ గౌడ్

**తెలంగాణ వీణ/నాచారం:**

చిన్నక్రాంతి కాలనీలో నకీర్తి భాస్కర్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నిలుగొండ వెంకటేష్ గౌడ్,చిన్న క్రాంతి కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని దంపతులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు చిన్న క్రాంతి కాలనీ వాసులు కొండె వెంకటేష్, కోలుకులపల్లి శ్రీనివాస్,మేడ బాపురాజు,విక్రమ్ గౌడ్ ,సంజీవ లోనరే,సుల్వ రవీందర్,శ్రీనివాస చారి,కోతి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణవీణ
నిజం నిర్భయ తెలుద్దాం..
జనరల్
NEWS
సోమవారం 03 మార్చి 2025

# కరీంనగర్ నగరపాలక సంస్థ బొమ్మకల్ లో మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో మందకృష్ణ మాదిగ సందేశం.

**కరీంనగర్ తెలంగాణవీణ**

%వీ=ూూ% లక్ష్యమైన %ూజ% రిజర్వేషన్ల వర్గీకరణ న్యాయబద్ధమైనది కనుకనే తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వీరులు మాదిగ అమరవీరులు.

తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలకు గత ప్రభుత్వం పది లక్షల రూపాయలు, గృహస్థలాలు, ఉద్యోగాలు కేటాయించినట్లుగానే మాదిగ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో మాదిగ అమరవీరుల కుటుంబానికి 25 లక్షల రూపాయలు, గృహ స్థలాలు, ఉద్యోగాలు కేటాయించాలని చంద్రబాబు నాయుడు ని, రేవంత్ రెడ్డి ని విజ్ఞప్తి చేస్తున్నాను. ట్యాంక్ బండ్ జలదృశ్యం వద్ద తెలంగాణ అమరవీరులకు స్మారక స్థూపం నిర్మించినట్టుగానే మాదిగ అమరవీరులకు హైదరాబాదులో ఐదు ఎకరాలలో స్థలాన్ని కేటాయించి స్థూపాన్ని నిర్మించాలని కోరుతున్నాము.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసమే అసువులు బాసిన మాదిగ అమరవీరుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 1న జరుపుతున్నాం. గత నెల11వ తేదీనే తెలంగాణ ముఖ్యమంత్రి ని కలిసిన సందర్భంగా అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఏ లక్ష్యం కోసం అమరులయ్యారో వారి త్యాగ ఫలితం వర్గీకరణ అయినప్పుడు వర్గీకరణ ప్రక్రియను శాస్త్రీయబద్ధంగా మాదిగలకు మరియు ఎస్సీలలోని అన్ని కులాలకు వారి వెనుకబాటుతనం, జనాభా దామాశ ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని, గత ప్రక్రియలో జరిగిన పొరపాటులను, తప్పులను సరిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం. వర్గీకరణ ప్రక్రియ సక్రమంగా చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 4 నుండి 10 వరకు వారం రోజులపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలు జరుగుతాయి.

**ఈ ప్రదర్శనలు ప్రధానంగా మూడు డిమాండ్ లతో**

1. శమీమ్ అక్తర్ గారి రిపోర్టులో ఉన్నటువంటి తప్పులు పొరపాటులను సరిదిద్ది శాస్త్రీయబద్ధంగా వర్గీకరణ చేసి చట్టం తీసుకురావాలని, 2. మంత్రివర్గ




విస్తరణలో ఇద్దరు మాదిగలకు మంత్రి పదవులను ఇవ్వాలని, 3. గతంలో ఉన్నట్లుగా వర్గీకరణ %ూదీజణ% లుగా చేయాలని డిమాండ్ తో వారం రోజులపాటు ప్రదర్శనలు జరుగుతాయి.

ఈ డప్పుల ప్రదర్శనలో ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ గోస్కి శంకర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్ మాజీ వార్డు సభ్యులు జకినపెల్లి శంకర్ ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాలిపెల్లి శ్రీనివాస్ బీఎస్పీ నాయకులు కొండ పోచయ్య గాలి పెల్లి కుమార్ గాలి పెల్లి లక్ష్మణ్ ఎడెల్లి నవీన్ గాలి పెల్లి బాలకృష్ణ గాలి పెల్లి సంపత్ జాకినపల్లి చింటూ గోష్కి ఆంజనేయులు సిరిసిల్ల అజయ్ సుంకే ప్రశాంత్ కాష పాక మహేష్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఆవోప నూతన కార్యాలయం ప్రారంభం.

**కరీంనగర్ తెలంగాణవీణ**

స్థానిక కరీంనగర్ వైశ్య భవన్ లో జిల్లా ఆవోప కార్యాలయాన్ని వైశ్య భవన్ అధ్యక్షులు చిదుర సురేష్ ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . జిల్లా ఆవోప అధ్యక్షులు కొమరవెల్లి వెంకటేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చిదుర సురేష్ పాల్గొన్నారు. వీరితో పాటు ఆవోప రాష్ట్ర సలహా దారుడు గంజి స్వరాజ్ బాబు, ఉపాధ్యక్షులు సామా నారాయణ, జిల్లా మహ సభ అద్యక్షులు కన్న కృష్ణ , తోట లక్ష్మణ్ రావు లకు జిల్లా ఆవోప పక్షాన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అతిథితులు మాట్లాడుతు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడే ఆర్యవైశ్యులను రాజకీయాలకు అతీతంగా గెలిపించు కోవలసిన బాధ్యత మన అందరి పై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆవోప ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్, ఉపాధ్యక్షులు దశరథము, కొత్త ప్రకాశ్, వి రవీందర్, కార్యవర్గ సభ్యుల తోపాటు జిల్లా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్ట్స్ మధురానుభవాలతో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక

**కరీంనగర్ తెలంగాణవీణ**

పాఠశాల విద్య మధురానుభూతులను మిగులుస్తాయని చాలా కీలకంగా వ్యవహరిస్తున్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి రేకుర్తిలోని స్వాగత్ ఫంక్షన్హాల్ అల్ఫోర్స్ వావిలాలపల్లి 10వ తరగతి విద్యార్థుల %ఖీఖచీ% '%అ%' %ఖీ=ూూ×జ% పేరుతో నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు చదువుల తల్లి సరస్వతిమాత విగ్రహానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని మరియు లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని వారు చెప్పారు. తరగతి గదుల్లో బోధించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతుందని మరియు వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులను సాధించి విద్యార్థి జీవితంలో పొందేటువంటి మొట్టమొదటి పట్టాను చాలా ప్రశంసనీయంగా చేసుకోవాలని సూచించారు. ఎంతో మంది మహానుభావులు వారి ఉపాధ్యాయుల మార్గాలను పాటించి, అవలంభించిన విధానాలను చాలా బాగా అమలుపర్చి ఉత్తమంగా ఉండాలని చెప్పారు.

విద్యార్థులకు పాఠశాలలో చదువుకున్న రోజులు చాలా మధుర జ్ఞాపకాలను మిగిలుస్తాయని వారు చెప్పారు. ప్రత్యేకంగా విద్యార్థులకు లక్ష్యాలను సాధించే విదానాలను సమగ్రంగా సముచితంగా తెలియపర్చాలని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తి చాలా సవాళ్ళతో కూడుకున్నదని, అంతటి సవాళ్ళను సులభంగా ఎదురుకునేటట్టు సందేశాలను ఇస్తున్నామని ప్రత్యేకంగా విద్యార్థులకు వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ పారితోషికాలను అందజేస్తున్నామని వారు చెప్పారు.

విద్యార్థులకు విద్యతో పాటు చదువులు చదవాలని ఆశయాల సాధనతో "ఉన్నత చదువులు ఉన్నత ఆశయాలను నెరవేరుస్తాయని" విద్యార్థులకు సూచించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ఉత్తమంగా విద్యను అందించినందుకు మరియు ఎప్పటికప్పుడు మార్గదర్శకం చేసిన విద్యాసంస్థల అధినేత డా? ని నరేందర్ రెడ్డి ని మరియు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడంతో పాటు జ్ఞాపికలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# తృటిలో తప్పిన భారీ ప్రమాదం.... రెండు కార్లు ఢీ..

**తెలంగాణవీణ. హుజురాబాద్**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ బస్టాపు వద్ద రెండు కార్లు ఢీకొనడంతో తృటిలో భారీ ప్రాణాపాయం తప్పింది. టీజీ 03 0473 నంబర్ గల కియా కారు కరీంనగర్ వైపు నుండి తుమ్మలపల్లి గ్రామంలోకి కుడివైపు తిరుగుతుండగా హుజురాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న టీఎస్ 02 ఎఫ్ జె 0121 నెంబర్ గల టాటా కారు కియో వెనుక భాగంలోని టైర్ కు ఢీకొట్టడంతో టాటా కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమై బెలూన్లు తేర్చుకున్నాయి. హుజురాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న కారు అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి మూల తిరుగుతుండగా కియో కారు వెనక డీజిల్ ట్యాంక్ వద్ద ఢీకొట్టడంతో టైరు బెండ్ అయి ధ్వంసం అయింది. అదే రాపిడితో డీజిల్ ట్యాంకు పగిలిన లేదా కారు బోల్తా పడిన రెండు కార్లల్లో ప్రయాణిస్తున్న వారికి ప్రాణాపాయం జరిగేదని స్థానికులు తెలిపారు. రోడ్డు ప్రమాదంపై ఇరువురు వాహనదారులు చర్చించుకుని నష్టపరిహారం చెల్లించుకునేందుకు సిద్ధమైనట్లుగా తెలిసింది.




# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు సందర్బంగా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు.

**కరీంనగర్ తెలంగాణవీణ**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు మార్చి 3వ తేదీ సోమవారంనాడు స్థానిక కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం నందు నిర్వహించనున్నారు. ఈ సందర్బంగా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ టౌన్ ఏసీపీ ఎన్. వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బందోబస్తుకు గాను ఒక అడిషనల్ డీసీపీ అధికారితో పాటు , ఆరుగురు ఏసీపీలు , 18 మంది ఇన్స్పెక్టర్లు, 30 మంది ఎస్సైలతో సహా మొత్తం 400 మంది పోలీసులు సోమవారం నాడు జరగబోయే ఓట్ల లెక్కింపునకు బందోబస్తులో పాల్గొననున్నారని టౌన్ ఏసీపీ తెలిపారు.



# కౌంటింగ్ సిబ్బంది నిర్దేశించిన గేటు ద్వారానే ప్రవేశించాలి

**కరీంనగర్ తెలంగాణవీణ**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు సందర్బంగా మార్చి 3వ తేదీ సోమవారంనాడు లెక్కింపు కొరకు విచ్చేయు కౌటింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది మరియు మీడియా మిత్రులకు అంబేద్కర్ స్టేడియం నందు గల గేట్ నంబర్ -1 నుండి లోపలికి ప్రవేశించి నిర్దేశించబడిన ప్రదేశంలో వారి వాహనాలను పార్కింగ్ చేసుకుని, గేట్ నంబర్ - 4 ద్వారా అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాలులోకి అనుమతించబడును.

కౌంటింగ్ ఏజెంట్లుగా వచ్చే వారికి కరీంనగర్ కలెక్టరేట్ గేట్ నంబర్ - 2 ద్వారా అనుమతి కలదని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు మార్చి 3వ తేదీ సోమవారంనాడు స్థానిక కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం నందు నిర్వహించనున్నారు. దీనికిగాను తీసుకునే ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా మరియు ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించేందుకుగాను ట్రాఫిక్ పోలీసులచే జారీ చేయబడిన నియమాలను పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ బి. యాదగిరి స్వామి సూచించారు. ఓట్ల లెక్కింపు కొరకు విచ్చేయు కౌటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు మరియు కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వచ్చే మీడియా మిత్రులు అందరికి అంబేద్కర్ స్టేడియం నందు గల గేట్ నంబర్ -1 ద్వారా మాత్రమే లోపలికి ప్రవేశించి నిర్దేశించబడిన ప్రదేశంలో వారి వాహనాలను పార్కింగ్ చేసుకుని, గేట్ నంబర్ -4 ద్వారా అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలోకి అనుమతించబడునని, కౌంటింగ్ ఏజెంట్లుగా వచ్చే వారికి కరీంనగర్ కలెక్టరేట్ గేట్ నంబర్ - 2 ద్వారా అనుమతి కలదని తెలిపారు.

# మావోయిస్టులను కాల్చి చంపడం రాజ్యాంగ చట్ట విరుద్ధం.

**తెలంగాణవీణ ఆలేరు మార్చి 2**

ఆపరేషన్ కగార్ ను ప్రయోగించి ఆదివాసీలను, మావోయిస్టులను కాల్చిచంపడం రాజ్యాంగ,చట్ట విరుద్ధం అని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక లో పార్టీ గ్రామ స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు.సమావేశానికి సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ మామిడాల సోమయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ ప్రభుత్వం ప్రజా,రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రం చేసిందని అన్నారు.కుంభమేళాలో కోట్లాది మంది పుణ్య స్నానాలు చేశారని చెపుతున్న మోడీ,దేశంలో 142 కోట్ల మంది కి ముఖ్యంగా, సామాన్యులు,మధ్యతరగతి, కార్మికులు,రైతులు, నిరుద్యోగులు అనబడే వారికి మొన్నటి కేంద్ర బడ్జెట్ లో ఎలాంటి నిధులు కేటాయించకుండా ప్రజా వ్యతిరేకతను తప్పుదోవ పట్టించడానికి దేవుళ్లు,మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు.ఎస్ ఎల్ బీ సీ సొరంగ మార్గం టన్నెల్ కూలిన ప్రమాదంలో చనిపోయిన ఎనిమిది మంది కార్మికులు,ఇంజనీర్ల మరణాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ మాట్లాడుతూ,రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదిహేను నెలల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వెనకబడిపోతుందని అన్నారు.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు నెలకు ఇరవై అయిదు వందల రూపాయలను ఇవ్వడంలేదని విమర్శించారు.పది సంవత్సరాలు అధికారాన్ని నడిపిన కేసీఆర్ పాలన మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారాన్ని నడుపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు మామిడాల బాల మల్లేష్, పైస రాందాస్, యెర్రంబెల్లి అయిలయ్య, మామిడాల ప్రవీణ్,ఎం.మధు, కోలా సోములు, కె.క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తెలంగాణవీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 02**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (యం) మండలం పోతిరెడ్డిపల్లి,గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన బండారు వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ పరామర్శించి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగుల యయాతి రాజు యాదవ్,తాజా మాజీ ఉప సర్పంచ్ ఎర్ర శోభ వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల యాదగిరి యాదవ్,మాజీ ఉప సర్పంచ్ కోల ఐలయ్య గౌడ్, కడకంచి బీరయ్య,కోల రమేష్ గౌడ్,కన్నెబోయిన రాజు యాదవ్,ఎర్ర ఎలేందర్ రెడ్డి, కోల ముత్యం గౌడ్,తాళ్ల పెల్లి రాములు గౌడ్,కోల కృష్ణమూర్తి గౌడ్,మక్తాల శ్రీశైలం గౌడ్,మక్తల రమేష్ గౌడ్,ఎల్లబోయిన నర్సయ్య ముదిరాజ్,ఎల్లబోయిన యాదయ్య ముదిరాజ్, ఎల్లబోయిన ఎల్లయ్య ముదిరాజ్,కన్నబోయిన ఐలయ్య యాదవ్,ఇంద్రాల ఎల్లయ్య,ఏనుతల జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రాంప్రసాద్ కూతురు వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే

**తెలంగాణవీణ ఆలేరు మార్చి 2**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్ కూతురు వివాహానికి ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై ఆదివారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు కరిక మల్లేష్, జంగా స్వామి, మామిడాల భానుచందర్, పరిధి సంతోష్, దొంతిరి సోమిరెడ్డి, పత్తి వెంకటేష్, బింగి రవి, జల్లి నర్సింలు, బొంకూరు భాగ్యలక్ష్మి, మురళి తదితరులు పాల్గొన్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్

**తెలంగాణవీణ ఆలేరు మార్చి 2**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్ కూతురు కొలనుపాక త్రిబుల్ ఆర్ గార్డెన్లో జరగగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై ఆదివారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ రచ్చ రామ్ నరసయ్య, మాజీ సర్పంచ్ కందుల శంకర్, ఆరే రాములు, ఉప్పాలి రాజు, రాజబోయిన కొండల్, అరె పాండు, గో రే మియా, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ రాజునాయక్

**ఇబ్రహీంపట్నం 02 మర్చితెలంగాణవీణ**

రంగారెడ్డి జిల్లా, నందివనపర్తి గ్రామానికి చెందిన మూలి కర్ణాకర్, కందికంటి ప్రవీణ్, యంజాల ఈశ్వరయ్య, ముచర్ల లక్కీ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజునాయక్ క్షతగాత్రులను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రతి బాధితునికి 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యంజాల చంద్రకాంత్, బి ఆర్ ఎస్ వి యాచారం మండల ప్రధాన కార్యదర్శి వర్త్యావత్ గణేష్, సీనియర్ నాయకులు యంజాల వెంకటేష్, మూలి శివ, మూలి సూర్య తదితరులు పాల్గొన్నారు.

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కు ఏర్పాట్లు పూర్తి

## నేటి నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ

## మాక్ కౌంటింగ్ నిర్వహించిన అధికారులు

**కరీంనగర్ బ్యూరో తెలంగాణవీణ**

కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ స్థానాల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎన్నికల యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది.

ఈ నెల 3న నగరంలోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ మొదలు కానుండగా, దీనికోసం మొత్తం 35 టేబుళ్లు వినియోగించనున్నారు. ఇందులో 21 పట్టభద్రుల ఓట్ల కోసం, 14 టేబుళ్లు ఉపాధ్యాయుల ఓట్లు కోసం ఏర్పాటు చేశారు. ఒక్కో టేబుల్ వద్ద నలుగురు సిబ్బంది విధులు నిర్వర్తించనుండగా, ఇందులో ఒక మైక్రో అబ్జర్వర్, ఒక సూపర్‌వైజర్, ఇద్దరు లెక్కింపు అసిస్టెంట్లు ఉన్నారు. వీరందరికీ శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సంబంధిత అధికారులు శిక్షణ ఇచ్చారు. లెక్కింపు కోసం మొత్తం 800 మంది సిబ్బందిని వినియోగించనున్నారు. ఇందులో 20 శాతం రిజర్వ్ సిబ్బందిని నియమించారు.

అత్యంత పటిష్టమైన భద్రత నడుమ లెక్కింపు చేపట్టనుండగా, ప్రతి టేబుల్ వద్ద సీసీ కెమెరాల పర్యవేక్షణ నిరంతరాయంగా కొనసాగనున్నది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభం కానుండగా, పూర్తయ్యే సరికి సుదీర్ఘ సమయం తీసుకోనున్న నేపథ్యంలో మూడు షిఫ్టుల్లో లెక్కింపు సిబ్బంది విధులు నిర్వహించేలా ఎన్నికల అధికారులు చర్యలు చేపడుతున్నారు.

**మాక్ కౌంటింగ్ పూర్తి**

సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఆదివారం మాక్ కౌంటింగ్ ను ఎన్నికల అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఓట్ల లెక్కింపులో పాల్గొనబోయే సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించేందుకు ఈ మాక్ కౌంటింగ్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ మాక్ కౌంటింగ్ ద్వారా ఎటువంటి పొరపాట్లకు, తప్పిదాలకు, ఆస్కారం లేకుండా కౌంటింగ్ సజావుగా సాగుతుందని అన్నారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలకు చోటు లేకుండా ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. శిక్షణలో ఇచ్చిన ఆదేశాలను, సూచనలను కచ్చితంగా పాటించాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను విధిగా పాటించాలని ఆదేశించారు.

ఈ మాక్ కౌంటింగ్ లో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కౌంటింగ్ సూపర్వైజర్లు, సిబ్బందికి ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు విధానాన్ని, నిబంధనలు, మార్గదర్శకాలను వివరించారు.





లెక్కింపు కేంద్రం ఆవరణలో మీడియా సెల్ ను ఏర్పాటు చేశారు. ఈ మాక్ కౌంటింగ్లో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ మహేశ్వర్, మైక్రో అబ్జర్వర్లు, సూపర్వైజర్లు, లెక్కింపు సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# ఎంఐఎం ఆధ్వర్యంలో ముస్లిం ఖైదీలకు ఇఫ్తార్ సామాగ్రి పంపిణీ

**కరీంనగర్తెలంగాణవీణ మార్చి 02**

జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తూ.. ఉపవాస దీక్షలు (రోజా ) చేపడుతున్న ముస్లిం ఖైదీలకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు, ఖైదీల ఇఫ్తార్ కోసం పండ్లు, డ్రైఫ్రూట్స్, నమాజ్ కోసం జానిమాజులు, టోపీలు, తస్బీహ్, సూరే యాసిన్, సూరే రహమాన్, ఖురాన్ మజీద్, సుర్మా, అత్తర్ లను పంపిణీ చేశారు. జిల్లా జైలు పర్యవేక్షడికి, జైలర్ కు ఈ సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ మాట్లాడుతూ తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సూచనల మేరకు గత 27 సంవత్సరాలుగా ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఖైదీలకు ఇఫ్తార్ సామాగ్రి, నమాజ్ ఆచరించడం కోసం సామాగ్రి, ఖురాన్ లను అందిస్తున్నామన్నారు. ఇదే కాకుండా రంజాన్ పర్వదినం ఈదుల్ ఫితర్ సందర్భంగా కుల మతాలకు అతీతంగా యావత్తు ఖైదీలకు, జైలు సిబ్బంది మొత్తం 500 మందికి చికెన్ బిర్యానీ, షీర్ ఖుర్మా సెమియాలను పంపిణీ చేస్తున్నామన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం పార్టీ అభివృద్ధి కోసం, నాయకుల కోసం పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేయాలని ఖైదీలకు, ముస్లిం సమాజానికి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ముస్లిం సమాజానికి పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంజాన్ మాసంలో చెడును పారద్రోలి.. మంచిని ప్రసాదించాలని, ఎంఐఎం దేశ వ్యాప్తంగా విస్తరించి, విజయం సాధించాలని, బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ నాయకత్వాన్ని ప్రజలు బల పర్చాలని అల్లాహ్ ను వేడుకున్నారు. ఎక్కువ సమయం ఫోన్లలో కాకుండా ప్రార్థనల్లో




గడపాలని ముస్లిం యువతకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, జాయింట్ సెక్రటరీ హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు శర్ఫుద్దీన్, అలిబాబా, మాజిద్ హుస్సేన్, నాయకులు కరీంఖాన్, ఫసియుద్దీన్ ఖాలీద్, సాజిద్, కాజం ఖాన్, అసిమ్, సాజిద్ మాజిద్, అబ్దుల్లా ఖాన్, సుల్తాన్ మీర్జా తదితరులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ...

## పంచాయతీ కార్యదర్శి సభవత్ వెంకటేష్

**నాగర్ కర్నూల్ మార్చి 02 ,తెలంగాణవీణ**



లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామం లో ఆదివారం అచ్చంపేట ఎంఎల్ఏ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఎం డి గరీబ్ ఇంటి నుండి కొత్త గ్రామ పంచాయతీ బిల్డింగ్ వరకు .అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే స్పెషల్ గ్రాండ్స్ కింద ఒక లక్ష 50 వెల రూపాయల నిధులు మంజూరు చేశారు. అట్టి నిధులతో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి సభవత్ వెంకటేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ కృషి చేస్తుందని వారన్నారు. గ్రామంలో ఎక్కడైతే డ్రైనేజీలు లేవో అక్కడ కూడా రాబోయే రోజుల్లో నిర్మించే విధంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు మొగిలి నిరంజన్, కృష్ణ, రమేష్, రామచందర్, సత్యం, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్ వద్దని యుద్ధభేరి కార్యక్రమానికి భారీగా తరలిన సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు

**నాగర్ కర్నూల్ మార్చ్ 2తెలంగాణవీణ**

జిల్లా పరిషత్ గ్రౌండ్ మహబూబ్నగర్ నుండి ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చౌక్ లో జరుగుతున్నటువంటి యుపిఎస్ పై యుద్ధభేరి కార్యక్రమానికి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు అనేక బస్సులలో బయలుదేరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సనాతన బాలస్వామి, కేఎం చంద్రకాంత్ లు మాట్లాడుతూ జనవరి 24 న కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన గెజిట్ ప్రకారం యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ అనేది 1 ఏప్రిల్ 2025 నుండి అమలు చేయాలని గెజిట్ లో పేర్కొన్నారు. ప్రభుత్వాలు సిపిఎస్, యుపిఎస్ వంటి పెన్షన్ పథకాలతో ఉద్యోగ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలు రిటైర్డ్ అయిన ఉద్యోగుల కుటుంబాలు చాలా దీనాతి దిన స్థితిలో ఉన్నాయని అన్నారు . ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను అమలు చేయాలని , గత పదిహేనేళ్లు గా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని పోరాటం చేస్తే గ్రాడ్యూటి , ఫ్యామిలీ పెన్షన్ సాధించుకున్నమన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ పిలుపు మేరకు హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో అధిక సంఖ్యలో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని తదుపరి కార్యాచరణ ప్రణాళిక ను ప్రకటిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్ , జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా బాధ్యులు రాఘవేందర్ రెడ్డి, మల్లేష్, రాజేష్, కృష్ణ రెడ్డి, ఖాదర్, శ్రీనివాస్ రెడ్డి,కేశవ రెడ్డి, రమేష్, కవిత, మండల నాయకులు మరియు సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిట్కుల్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు.

- బిగ్ టీవీ - మెడి స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో
- సామాన్యుల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం..
- డాక్టర్లను,నిర్వహకులను సన్మానించిన నీలం మధు.

**పటాన్చెరు/తెలంగాణవీణ :**

పేదల ఆరోగ్య పరిరక్షణకు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

ఆదివారం చిట్కుల్ గ్రామంలో నీలం మధు సహకారంతో బిగ్ టీవీ – మెడీ స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు ను ఆయన ప్రారంభించారు. సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గ్రామాలలో సామాన్యులకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం కాలుష్యం, రసాయనాలతో పంటల్ని పండించడం, కలుషిత ఆహారం తీసుకోవడం, శరీరానికి తగిన వ్యాయామం లేకపోవడం వలన అనేక వ్యాధుల బెడద పెరిగిందన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా తమ రోగాన్ని తెలుసుకుంటే తగిన చికిత్స తీసుకోవడానికి ఆస్కారం దొరుకుతుందని, దీంతో వ్యాధి ప్రారంభంలోనే స్వల్ప కాలిక చికిత్సలతో నయం చేసుకోవచ్చన్నారు.

అయితే ప్రజలలో వ్యాధుల పట్ల అవగాహన లోపం తో పాటు పేదరికం వలన చాలా మంది వ్యాధి నిర్ధారణ పరీక్షలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. దీంతో వ్యాధులు ముదరడంతో తీవ్ర అనారోగ్యనికి గురయ్యే అవకాశం ఉందని, కొన్ని సందర్భాలలో ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కోసం ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు తప్పనిసరిన్నారు. వైద్య శిబిరాల్లో ఏర్పాటు చేసే రోగ నిర్ధారణ పరీక్షలతో వ్యాధిని తెలుకుని అందుకు తగిన చికిత్స చేస్తారని స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనర్థం ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపు ను ప్రతి ఒక్కరూ విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసిన బిగ్ టీవీ – మెడిస్టార్ హాస్పిటల్ వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడి స్టార్ హాస్పిటల్ ఎండి డాక్టర్ కిరణ్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లత,డాక్టర్లు రాష్మిక, శివ మోహన్ రెడ్డి,సంతోష్, ప్రకాశ్,కాంగ్రెస్ నాయకులు పొట్టి నారాయణరెడ్డి, వి నారాయణ రెడ్డి, చాకలి వెంకటేష్ , వల్లేపు వెంకటేష్, సుంకరి బుజ్జి, గౌరీ శంకర్, అనిల్, శ్రీను,మెడికల్ క్యాంపు నిర్వాహకులు, డాక్టర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ముస్లిం మైనారిటీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కి వినతి పత్రం

**నాగర్ కర్నూల్ మార్చి 02 ,తెలంగాణవీణ**

ముస్లిం మైనారిటీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కి మైనారిటి నాయకులు వినతి పత్రం అందజేశారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు రాజకీయ రిజర్వేషన్లు అనగా సర్పంచ్ వార్డు నెంబర్ జెడ్పిటిసి ఎంపిటిసి ఎంపీపీ ఎమ్మెల్యే ఎంపీ వరకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఒక ప్రకటనలో ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందజేయడం జరిగినది తెలంగాణ రాష్ట్రంలో రేపు జరిగే అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉన్న రిజర్వేషన్లు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముస్లిం మైనార్టీల గురించి ఆలోచన చేసి రాజకీయంగా ఎదుగుదల మరియు ముస్లిం మైనార్టీలు స్థితిగతులు వారి అవసరాలు తీర్చుకోవాలి అంటే కచ్చితంగా ముస్లిం మైనారిటీలకు రాజకీయ రిజర్వేషన్లుకావాలి అంటే కచ్చితంగా రాజకీయ రిజర్వేషన్లు అవసరమని తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనార్టీలు తెలియపరుస్తా ఉన్నారు కాబట్టి అసెంబ్లీలో మన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అసెంబ్లీలో రిజర్వేషన్ గురించి ప్రస్తావన తీసుకొస్తానని సానుకూలంగా స్పందించడం జరిగింది. ముస్లిం మైనారిటీలకు రాజకీయ రిజర్వేషన్లు చట్టబద్ధత ఉంటే బాగుంటుంది అని చెప్పి అదేవిధంగా ఎస్సీలకు రిజర్వేషన్లు ఉన్నట్టుగా ఎస్టి లకు రిజర్వేషన్లు ఉన్నట్టుగా ఓబీసీలకు రిజర్వేషన్లు ఉన్నట్టుగా బీసీలకు రిజర్వేషన్లు ఉన్నట్టుగా ముస్లిం మైనారిటీలకు కూడా రిజర్వేషన్లు అవసరం అని చెప్పి ఈరోజు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాగర్ కర్నూల్ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ అచ్చంపేట ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు రఫీ ఉద్దీన్ ఐఎన్టియుసి తాలూకా సహాయ కార్యదర్శి ఉస్మాన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాదిక్ బోటు జహంగీర్ సాజిద్ సోయబ్ తదితరులు పాల్గొన్నారు.




# వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**తెలంగాణవీణ రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం రోజున ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు మరి పెల్లి చిన్న గంగాధర్ గారి కుమార్తె విహ వేడుకలు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకల తిరుపతి శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానం చైర్మన్ కోమిరి శంకర్ మండల ఉపాధ్యక్షులు తరి మనోహర్ మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ అన్నం అనిల్ కుమార్ భాస్కర్ తదితరు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు


# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి .

## ఎస్సీ కాలనీలో నూతన సీసీ రోడ్ శంకుస్థాపన

## ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ

**నాగర్ కర్నూల్ మార్చి 02 ,తెలంగాణవీణ**

నూతన సీసీ రోడ్ శంకుస్థాపన స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే లింగాల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నూతన సీసీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్న..ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ భూమి పూజ చేశారు.,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క గ్రామం అభివృద్ధి చెందుతుందని, గ్రామాలలో నెలకొన్న సమస్యలను సీనియర్,జూనియర్ నాయకులు సమన్వయంతో పరిష్కరిస్తూ, మంచి మాటను మైక్ లో చెప్పండి,చెడును చెవిలో చెప్పండి అంటూ నాయకులతో మాట్లాడారు.అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాల ఫలాలు ఏదో ఒక రూపంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని అన్నారు..అభివృద్ధిని చూడలేక ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు..మెరుగైన రవాణా సౌకర్యాన్ని ప్రజలకు అందించడానికి అచ్చంపేట నియోజకవర్గంలో 173 కోట్ల నిధులతో బీటీ రోడ్లను ఆయా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు..68 కోట్ల నిధులతో మారుమూల గ్రామాలు, తాండాలలో సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు.నల్లమలవాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయని అందులో భాగంగానే లింగాల మండలంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు..పరిపాలన సౌలభ్యం కోసం నియోజకవర్గంలో ఏర్పడిన గ్రామపంచాయతీలకు పక్కా భవనాలను దశలవారీగా నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న.. మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, నియోజకవర్గం గిరిజన ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు శంకర్ రాథోడ్,మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెంచేటి శివ, అచ్చంపేట మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ డైరెక్టర్ జనార్ధన్,పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, రాజు నాయక్,రాజల్ , సుదర్శన్, బాలకృష్ణ, బాలరాజ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్

## మండల ఉపాధ్యక్షులు తరి మనోహర్

**తెలంగాణవీణ రుద్రంగి**

ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన పెద్ద పండుగ రంజాన్ పండుగని రంజాన్ మాసంలో ముస్లింలు దానధర్మాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తారని మండల ఉపాధ్యక్షులు మనోహర్ అన్నారు ఆదివారం నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ముస్లిం సోదరులు సోదరీమణులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు రంజాన్ మాసంలో ముస్లింలు నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు ఆచరిస్తారని తెలిపారు ముస్లింలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమరకు నెల రోజులపాటు ఉపవాసం ఉండి ఆ తర్వాత ఇఫ్తార్ పండుగను జరుపుకుంటారని అన్నారు

# ఘనంగా బుర్ర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

**తెలంగాణవీణ వలిగొండ మండలం మార్చి 02**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భువనగిరి పార్లమెంట్ మాజీ సభ్యుడు బుర్ర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ఎలె చంద్రశేఖర్, బచ్చ శ్రీనివాస్ కొత్త రామచంద్ర బిజెపి నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు.



# బల్మూర్ మండల కేంద్రము లో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**నాగర్ కర్నూల్ మార్చ్ 2తెలంగాణవీణ**

బల్మూర్ మండల కేంద్రంలో జరగుతున్నటువంటి పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి . మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్. మాజీ సర్పంచ్ ఎలికంటి శ్రీనివాసులు .ఉమామహేశ్వర డైరక్టర్ చిమర్ల సైదులు.. మాజి ఎంపీటీసీ ఖదీర్ పాల్గొన్నారు.గ్రామ యువకులు పాల్గొన్నారు




# విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి

**వెల్గటూర్తెలంగాణవీణ**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని పైడిపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ధర్మపురి శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లురీ లక్ష్మణ్ కుమార్ పాల్గొని మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు పుదరి రమేష్, పైడిపెల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి హరీష్ యాదవ్,సంగ శ్రీనివాస్ యాదవ్,నక్క సత్తయ్య యాదవ్,గాలి పర్వతాలు యాదవ్,ఎల్లంల రాయాలింగు యాదవ్,గ్రామ యాదవ సంఘం నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మల్లికార్జున స్వామిల దేవాలయంలో మహా అన్నదానం

**వెలగటూర్తెలంగాణవీణ**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని పైడిపల్లి గ్రామంలోని యాదవ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా జీరెడ్డి అనుష మహేందర్ రెడ్డి దంపతులు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగు టీజర్ రిలీజ్




ఇటీవల 'పట్టుదల' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన తమిళ అగ్ర నటుడు అజిత్‌కుమార్ నటిస్తున్న మరో పాన్ ఇండియా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' (%+శీశీస దీక్షుస ఖస్త్రశ్రీఎ%). ఈ సినిమాకు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 10న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాలో అజిత్ ఏకే అనే గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. త్రిష హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకి జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

# అవన్నీ ఫేక్...


## మీనాక్షి చౌదరి వార్తలపై స్పందించిన ఏపీ ప్రభుత్వం




టాలీవుడ్ బ్యూటీ మీనాక్షి చౌదరిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా శక్తీకరణ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై ఏపీ ప్రభుత్వంకి సంబంధించిన సోషల్ మీడియా ఫ్యాక్ట్ చెక్ వింగ్ స్పందిస్తూ ఆ వార్తలు ఫేక్ అని తెలిపింది.ఆంధ్రప్రదేశ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ బ్రాండ్ అంబాసిడర్‌గా హీరోయిన్ మీనాక్షి చౌదరిని నియమించారని సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం పూర్తిగా ఫేక్. ప్రభుత్వం పేరుతో ఉద్దేశపూర్వకంగా ఇటువంటి తప్పుడు పోస్టులు పెడుతున్న వారిపై, ఫేక్ ప్రచారం చేస్తున్న వారిపై చట్టప్రకారమైన చర్యలు ఉంటాయి. అంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకి చెందిన ఫ్యాక్ట్ చెక్ వింగ్ సోషల్ మీడియా వేదికగా రాసుకొచ్చింది.

# 'ది ప్యారడైజ్' నుంచి 'రా స్టేట్‌మెంట్' వచ్చే టైం ఫిక్స్..!

అగ్ర కథానాయకుడు నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' (%ఱష్ట్రవ ూఖతీఖుఽఱంవ%). తనకి దసరా లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల (%ూతీఱఝఖత్‌ష్ట్ర ూాఽవశ్రీఖ%)తో ఈ సినిమా చేయబోతుండగా.. భారీ బడ్జెట్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి (%ూబఽష్ట్రఖఝతీ జష్ట్రవతీబఝబతీఱ%) నిర్మిస్తున్నాడు. ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ (%ూఅఱతీబఽష్ట్ర ూఖజఱఎష్ట్రఖఅఽవతీ%) సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం.తాజాగా ఈ మూవీ నుంచి గ్లింప్స్‌కి సంబంధించిన అప్‌డేట్‌ని పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ నుంచి రా స్టేట్‌మెంట్ (%ఱష్ట్రవ ూఖతీఖుఽఱంవ ూఖష ర్ఫ్‌వఎవత్%) గ్లింప్స్‌ను మార్చి 03న ఉదయం 11.17 గంటలకు విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ మూవీ 1960 బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ మూవీని ఎనిమిది భాషల్లో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మూవీ గ్లింప్స్‌ని కూడా తెలుగుతో పాటు హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, కన్నడ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల చేయబోతున్నట్లు సమాచారం.




# ఓటీటీలోకి వచ్చేసిన సంక్రాంతికి వస్తున్నాం.. స్ట్రీమింగ్ ఎక్కడంటే.!



విక్టరీ వెంకటేష్(%ఎఱష్శీతీఎ ఎవఅష్ఫ్‌వంష్ట్ర%) ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం (%ూఖఅతీఝత్‌ష్ట్రఱఎఱ ఝర్‌ష్ట్రబఱఖఎ%). ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. మీనాక్షి చౌదరి (%వీవవఱఖఎంష్ట్రఱ జష్ట్రఖబఽష్ట్రఖతీఎ%), ఐశ్వర్య రాజేష్ (%ూఅంష్ట్రఝఖతీఝ =ఖయవంష్ట్ర%) హీరోయిన్లుగా నటించారు. ఈ సంక్రాంతి పండుగకు ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఒకేసారి అటు టీవీతో పాటు ఓటీటీలో విడుదల చేసింది. జీటీవీలో నిన్న ప్రీమియర్ అయిన ఈ చిత్రం.. ప్రస్తుతం ఓటీటీ వేదిక జీ5లో తెలుగుతో పాటు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది.

# దక్షిణాదిలో నటిగా కొనసాగడం కష్టం



'నా 28వ ఏటే ఇద్దరు పిల్లలకు తల్లిని అయ్యాను. ఆ తర్వాత కూడా ఎన్నో విభిన్నమైన పాత్రలు చేశా. కానీ స్టార్ హీరోల సరసన మాత్రం అవకాశాలు రాలేదు. దానికి కారణం.. నేను వివాహితనవ్వడమే.' అంటూ వాపోయారు నటి జ్యోతిక. ఇటీవలే ఆమె నటించిన 'డబ్బా కార్టెల్' వెబ్ సిరీస్ ఓటీటీలో విడుదలైంది. ఈ సిరీస్ ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో దక్షిణాది చిత్రపరిశ్రమపై కొన్ని వ్యాఖ్యలు చేశారు జ్యోతిక.'గతంలో నాలాంటి మహిళల కోసమే కథలు రాసే సంస్కృతి ఉండేది. గ్రేట్ డైరెక్టర్ కె.బాలచందర్ మహిళా నేపథ్యంలోనే ఎన్నో కథలు రాశారు. సినిమాలు తీశారు. పెద్ద పెద్ద నిర్మాతలు కూడా లేడీ ఓరియెంటెడ్ సినిమాలు నిర్మించేవాళ్లు. ఇప్పుడైతే ఆ పరిస్థితి లేదు. అగ్ర హీరోలదే హవా. స్త్రీ ప్రాధాన్యతా చిత్రాలు తగ్గిపోవడానికి బడ్జెట్ కూడా ఓ కారణమైతే.. మనసు లేకపోవడం మరో కారణం.ముఖ్యంగా స్త్రీల కోసం కథలు రాసే రచయితలు ఇప్పుడు లేరు. అందుకే దక్షిణాదిలో నటిగా కొనసాగడం కష్టం. సిద్ధాంతాలకు కట్టుబడి సినిమాల్లో నటించే స్త్రీలు అక్కడ ఒంటరిపోరు చేయాల్సొస్తుంది. కానీ ఉత్తరాదిలో మాత్రం ఆ పరిస్థితి లేదు. ఇక్కడ ఇంకా లేడీ ఓరియెంటెడ్ సినిమాలు వస్తున్నాయ్. ఈ విషయంలో బాలీవుడ్ దర్శక, నిర్మాతలను, రచయితలను అభినందించకుండా ఉండలేకపోతున్నా.' అన్నారు జ్యోతిక.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written